RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 142 గురువారం, మార్చి 20 2025, పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



## పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట
## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ,మార్చి19:** పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ

# రూ. 3,04,965 కోట్లతో
# బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్,మార్చి19:** 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. అలాగే 2024-25 తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లుగా ఉంది. మూల వ్యయం రూ.36,504 కోట్లుగా ఉంది. అయితే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది. అన్ని సంక్షేమమే తమ ధ్యేయంగా ముందుకు సాగింది. రాష్ట్రం లో రైతులకే కాకుండా ఇతర రంగాల వారికి కూడా అధిక బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తన ప్రసంగంలో వెల్లడించారు. బడ్జెట్ రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులు జనవరి 26 నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీప్రక్రియ మొదలు20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌హాస్టళ్లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపుఎకరానికి రైతుభరోసా రూ.12వేలురైతు భరోసా: రూ. 18,000 కోట్లు.వ్యవసాయ



రంగానికి : రూ.24,439 కోట్లురైతుకూలీ సంక్షేమానికి ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద రూ.12వేలుసన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నాం ఆయిల్‌పామ్ సాగు పెంచేందుకు సబ్సిడీ లుత్వరలో 14,236 అంగన్‌వాడీల పోస్టుల భర్తీ గృహజ్యోతి పథకంతో 50 లక్షల కుటుంబాలకు లబ్ధిరూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంనియోజకవర్గానికి కనీసం 3500 ఇళ్ల నిర్మాణం ఆనుకుని హైదరాబాద్ నాలుగువైపులా శాటిలైట్ టౌన్‌షిప్‌లురూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశాం25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీక్రీడలు రూ.465 కోట్లుఅడవులు.. పర్యావరణం రూ.1023 కోట్లుదేవదాయ శాఖ రూ.190 కోట్లుహోంశాఖ రూ.10,188 కోట్లు చేనేత రూ.371 కోట్లు మైనారిటీ సంక్షేమం రూ.3591 కోట్లు పరిశ్రమల శాఖ రూ.3527 కోట్లు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూ.774 కోట్లు విద్యుత్ శాఖ రూ.21,221 కోట్లు వైద్యం, ఆరోగ్యం రూ.12,393 కోట్లు మున్సిపల్ పట్టణాభివృద్ధి 17,677 కోట్లు నీటి పారుదల శాఖ రూ. 23,373 కోట్లురోడ్లు, భవనాల శాఖ రూ. 5907 కోట్లు పర్యాటక శాఖ రూ.775 కోట్లు ఎస్సీ సంక్షేమం రూ.40,232 కోట్లుఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు బీసీ సంక్షేమం రూ.11,405 కోట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ. 31605 కోట్లు మహిళా శిశు సంక్షేమం రూ.2862 కోట్లుపశుసంవర్ధక శాఖ రూ.1674 కోట్లు పౌరసరఫరాల శాఖ రూ.5734 కోట్లు విద్యాశాఖ రూ.23,108 కోట్లు




## పేదలవి కాదు..పెద్దల ఇళ్లు కూల్చండి
## హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్,మార్చి19(ఆర్ఎన్ఎ):** హైడ్రాపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కేవలం పేదల ఇళ్లే కాకుండా పెద్దలవి కూడా కూల్చాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. పెద్దల భవనాలను కూల్చినప్పుడే ప్రభుత్వ భూములను రక్షించినట్లు అవుతుందని పేర్కొంది. మీరాలం ట్యాంకు పరిసరాల్లో ఇళ్ల యజమానులకు రాజేంద్రనగర్ తహసీల్దార్ ఇచ్చిన నోటీ-సులపై హైకోర్టులో పిటిషన్ చేశారు. విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి ధర్మాసనం.. దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లోని ఆక్రమణలను ఎందుకు తొలగించడం లేదని హైడ్రాను ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది.

# ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం



**హైదరాబాద్,మార్చి19:** ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరు లైన వారికి నివాళిగా 2 నిముషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్న అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దామోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ- ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు..పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీం కోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారని అన్నారు. మీకు సహనం ఎక్కువ.. పదేళ్లు వేచి చూశారు.. నాకు అవకాశం ఇచ్చారు.. సుప్రీం కోర్టులో కేసులు వాయిదా పడుతున్నాయి.. అందుకే నేనే మంచి అడ్వకేట్ నీ పెట్టీ- పంపిన.. మందకృష్ణతో నాకేం విభేదం లేదు.. కానీ ఆయన నా కంటే... కిషన్ రెడ్డిని ఎక్కువ నమ్ముతున్నాడు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదు.. మీ జాతికి న్యాయం చేయాలని అనుకున్న.. బిల్లుకు ప్రాసెస్ ఉంటది.. అందుకే పకడ్బందీగా చేశాం.

# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్
## సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ



**హైదరాబాద్,మార్చి19:** అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్‌తో తెలంగాణ ప్రభుత్వం తో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డోనాల్డ్డ్ ఇండియా గ్లోబల్ ఆఫీస్ ను హైదరాబాద్ లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. త్వరలో 2,000 మంది ఉద్యోగులతో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును నగరంలో ప్రారంభించనుంది. బుధవారం ఉదయం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెక్ డోనాల్డ్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్‌జెన్స్కీతో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటు-కు సంబంధించి మెక్ డోనాల్డ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టు-బడుల ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టు-బడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ- సేవలు వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీ-ని స్కిల్ జోన్ గా ఉపయోగించుకుని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్ లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. మెక్ డోనాల్డ్‌కు అవసరమైన మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. దీంతో రైతుల ఆదాయం పెరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. బెంగళూరు లాంటి ఇతర సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు- మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని మెక్ డోనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్‌జెన్స్కీ అన్నారు. అందుకే హైదరాబాద్ ను తమ గ్లోబల్ ఇండి యా ఆఫీస్ సెంటర్ గా ఎంచుకున్నట్లు- చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మెక్ డోనాల్డ్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ- అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. తదుపరి సంప్రదింపులు, ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలోనూ ఇటు-వంటి కార్యక్రమాలను చేపడుతామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్ డోనాల్డ్ ఔట్‌లెట్లు- ఉన్నాయి. ప్రతి ఏడాది మరో 3 లేదా 4 కొత్త ఔట్‌లెట్లను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. కొత్తగా గ్లోబల్ ఇండియా ఆఫీసు ఏర్పాటు-తో రాష్ట్రంలోని యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, మెక్ డోనాల్డ్ సీఈవోతో పాల్గొన్నారు.

## అనర్హులకే బిపిఎల్ ప్రయోజనాలు
## సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,మార్చి19:** రేషన్ కార్డుల అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారిందని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హులకు రేషన్ కార్డులు అందడం లేదని సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తలసరి ఆదాయం పెరుగుతుందని చెప్పే రాష్ట్రాలు కూడా బీపీఎల్ కుటుంబాలు ఎక్కువ ఉన్నాయని చెబుతాయని ధర్మాసనం పేర్కొంది.

## హైకోర్టులో సిఎం రేవంత్, కెటిఆర్‌లకు ఊరట
# ఇరు నేతలపై నమోదైన కేసుల కొట్టివేత

**హైదరాబాద్,మార్చి19(ఆర్ఎన్ఎ):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 2020 మార్చిలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. జన్వాడ ప్రాంతంలో డ్రోన్ ఎగుర వేశారంటూ రేవంత్ రెడ్డి సహా మరికొందరిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. అదే సమయంలో, పోలీసులు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఈ కేసును ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టులో వాదిస్తూ, జన్వాడ ఏరియా నిషిద్ధ ప్రాంతం కాదని స్పష్టం చేశారు. పోలీసులు అనవసరంగా ఈ కేసును నమోదు చేశారని తెలిపారు. పైగా, ఈ




కేసులో రేవంత్ రెడ్డిపై తప్పుడు సెక్షన్లు ప్రయోగించారని వాదించారు. ప్రభుత్వ అభిప్రాయాన్ని వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కూడా, డ్రోన్ ఎగురవేసిన ప్రాంతం నిషిద్ధ జాబితాలో లేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తరఫు వాదనలను పరిశీలించిన హైకోర్టు, 2020 మార్చిలో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి అనుకూలమైన తీర్పు లభించిందని రాజ కీయ విశ్లేషకులు పేర్కొన్నారు. కేసు కొట్టివే తతో, 2020లో నమోదైన వివాదం ముగిసి నట్టయింది. ఇకపోతే మాజీ మంత్రి కల్వ కుంట్ల తారక రామారావు పై నమోదైన కేసును కూడా హైకోర్టు కొట్టివేసింది. సైఫా బాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసుపై విచారణ జరిపిన హైకోర్టు, ఇరువురి వాదనలు పరిశీలించి ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ కీలక తీర్పు ఇచ్చింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ కేటీఆర్‌పై కేసు నమోదు జరిగింది. ఈ వ్యవహారంపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్
## బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కెటిఆర్



**హైదరాబాద్,మార్చి19:** ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు.మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది అంటూ విమర్శలు చేశారు.. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి.

## హైడ్రా పేరుతో అక్రమాలకు పాల్పడితే
# కఠిన చర్యలు
### : కమిషనర్ ఏవీ రంగనాథ్



**హైదరాబాద్,మార్చి19:** హైడ్రా పేరిట ఎవరైనా లావాదేవీలు చేసినా, అవక తవకలకు పాల్పడినా కఠిన చర్యలుం టాయని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. ఆధారాలుంటే తన దృష్టికి తీసుకురావాలని, నిరూపణ అయిన పక్షంలో హైడ్రా ఉద్యోగులైతే సస్పెండ్ చేయడంతోపాటు కఠిన చర్యలుం టాయ న్నారు. ఏసీబీ, విజిలెన్స్, స్థానిక పోలీస్ స్టేషన్లలోనూ ఫిర్యాదు చేయవచ్చన్నారు. నోటీసులు ఇచ్చి హైడ్రా లావాదేవీలు చేస్తుందన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపణలపై మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో రంగనాథ్ స్పష్టతనిచ్చారు. హైడ్రా పేరు చెప్పి వసూళ్లకు పాల్పడే ఎవరినీ వదలబోమని, అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని రంగనాథ్ హెచ్చరించారు.

# బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం
## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,మార్చి19:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే...డొల్ల అని తేలిపోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందని, మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ...6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు బండి సంజయ్. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు- స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. పైగా 10 సార్లు చెబితే అబద్దమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో




ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.... అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇదని, 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు- తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు- బడ్జెట్ లో గొప్పలు చెప్పిన ప్రభుత్వం... అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని ఆయన వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు- ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. మహిళలకు నెలనెలా రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ- ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ గత బడ్జెట్ లోనూ నయాపైసా కేటాయించలేదు. ఈ బడ్జెట్ లోనూ ఆ ప్రస్తావన తీసుకురాకపోవడం దుర్మార్గం.

# చత్రపతి శంభాజీ జీవిత చరిత్ర







**మనప్రజాప్రతి నిధి//నేరేడు చర్ల:**హిందు ధర్మ పరిరక్షణ సమితి– నేరేడుచర్ల ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా చత్రపతి శంభాజీ జీవిత చరిత్రకు మరియు మన భారతదేశ చరిత్రకు సంబంధించిన సినిమా కావటం వల్ల చావా సినిమాను వెంకట్రామ థియేటర్లో అన్ని స్కూల్స్ విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా ప్రదర్శింప చేయటం జరిగిందిఈ సందర్భంగా హిందు ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ చావా సినిమాను ప్రదర్శింపజేయడంలో మరియు వీక్షింపజేయడంలో సహకరించిన అన్ని ప్రైవేటు, ప్రభుత్వ స్కూల్ యాజమాన్యాలకు, ప్రిన్సిపాల్స్ కు మరియు టీచర్స్ కు , విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, మన నేరేడుచర్ల వెంకట్రామ థియేటర్ యాజమాన్యంకి ,సిబ్బందికి, రక్షణశాఖ వారికి , మీడియా బంధువులకి మరియు ఈ కార్యక్రమానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాముఈ కార్యక్రమానికి అన్ని విధాలుగా మొదటి నుంచి ప్రోత్సాహం అందించిన రాచకొండ శ్రీనువాస్, కొణతం నాగిరెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు , తాళ్ళ నరేందర్ రెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి మరియు తదితరులు అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలియజేస్తున్నాము అన్నారు

# ఆర్డిఓ శ్రీనివాస్ కి వినతిపత్రం

### మైహోమ్స్ అధినేత జూపల్లి రామేశ్వరావుపై చర్యలు తీసుకోవాలి - న్యాయవాది కమతం నాగార్జున

**మనప్రజాప్రతినిధి//హుజూర్నగర్:**మేళ్లచెరువు రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 876లో10 ఎకరాల ప్రభుత్వ భూమికి ఫోర్జరీ పత్రాలతో సేల్ డీడ్ నిర్వహించిన మైహోమ్ సిమెంట్స్ చైర్మన్ జూపల్లి రామేశ్వరావు, ప్రభుత్వ భూమి రిజిస్టర్ కు సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ న్యాయవాది కమతం నాగార్జున హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు కు మంగళవారం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ప్రభుత్వ భూమిని ఏ విధంగా ఫోర్జరి పత్రాలతో రిజిస్ట్రేషన్ నిర్వహించారు..?ఆ భూమిలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాల వివరాలు, గ్రామపంచాయతీ పన్ను ఎగవేతపై ఆధారాలతో లిఖితపూర్వకంగా వినతి పత్రం ఆర్డీవోకు అందజేశారు. అనంతరం న్యాయవాది కమతం నాగార్జున మాట్లాడుతూ మైహోమ్ సిమెంట్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు బంధువు రౌతు భుజంగరావు పేరిట మేళ్లచెరువు రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 876 లో గల 10ఎకరాల ప్రభుత్వ భూమికి ఫోర్జరీ పత్రాలు సృష్టించారని ఆరోపించారు.ఈ సర్వే నెంబర్లు మొత్తం 446 ఎకరాల ప్రభుత్వ బంచారాయి భూమి ఉండగా, 10 ఎకరాల ప్రభుత్వ భూమి హైదరాబాద్ కు చెందిన రౌతుభుజంగరావు అనే వ్యక్తి మైహోమ్ అధినేత జూపల్లి రామేశ్వరావుకు విక్రయించి నట్లుగా రెవిన్యూ, సబ్ రిజిస్టర్ అధికారులను తప్పుదోవ పట్టించి ప్రభుత్వ భూమికి సెల్ డిడ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం సేల్ డిడ్ నిర్వహించిన ప్రభుత్వ భూమిని లావుని పట్టాగా మైహోమ్ సిమెంట్స్ పేరిట రెవిన్యూ రికార్డులు,



పహానిల్లో అధికారులు నమోదు చేశారు. ఎటువంటి క్రయవి క్రయాలకు అవకాశం లేని, నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూమికి ఫోర్జరీ పత్రాలు సృష్టించి అట్టి భూమిని కబ్జా చేసి మైహోమ్ సిమెంట్ పరిశ్రమ ప్రధాన గేటు నిర్మించారని, అట్టి అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని ఫిర్యాదు దారుడు పేర్కొన్నాడు. 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేయడమే కాకుండా,అక్రమ నిర్మాణాలు చేపట్టి గ్రామపంచాయతీకి పన్ను కూడా చెల్లించడం లేదని న్యాయవాది నాగార్జున ఆరోపించారు. ప్రస్తుతం ఈ పది ఎకరాలకు దక్షిణ హద్దుగా ఉన్న డొంకదారిని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, అట్టి అక్రమ నిర్మాణా లను వెంటనే నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమికి సేల్ డీడ్ నిర్వహించిన మైహోమ్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు సహా మరో 6 మందిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. మైహోమ్ సిమెంట్స్ యాజమాన్యం నుండి 10 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆయన ఆర్డిఓను కోరారు.

# డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం

**మన ప్రజా ప్రతినిధి/ ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు బుధవారం మధ్యాహ్నం 11:30 నుండి 12:45 వరకు హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని లష్కర్ బజార్ బిఈడి కాలేజ్ లో యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్ లైన్, మోసాలు, బారిన పడవద్దని, చదువు ప్రాముఖ్యత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, గురించి తెలియ చేశారు. రోడ్డు ప్రమాదాలు,డయల్100,షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, తల్లి తండ్రులు చెప్పిన విధంగా నడుచు కోవాలని, మరియు సైబర్ క్రైమ్స్, గురించి తెలియ జేస్తూ, సైబర్




హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి తెలుపుతు పలుఅంశాలపై పాటలు పాడారు.ఈ కార్య క్రమానికి హన్మకొండ ఎస్సై సతీష్, ఏ ఎస్సై సర్వేశం, బిఈడి కాలేజి ప్రిన్సిపాల్ అబ్దుల్ రహే, మరియు బూర విద్యాసాగర్, విజయలక్ష్మి, కాలేజి అధ్యాపక బృందం,బ్లూ కోట్ కానిస్టేబుల్ ఆఫీసర్స్, కళా బృందం ఇంచార్జి నాగమణి, సభ్యులు, విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య పూల్ సింగ్, శ్రీనివాస్, విక్రమ్ రాజు, చిరంజీవి, మరియు కాలేజి విద్యార్థులు మరియు ఇతరులు, పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**మన ప్రజా ప్రతినిధి/ ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఓ ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదే విధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని




పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాల లోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ తెలిపారు.

# రాజకీయ నాయకుల జోక్యం లేకుండా పథకాలు అమలు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు

### అర్హులందరికీ10 లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేసిన అమ్ముల బాల నరసయ్య



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంలో భాగంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందించడానికి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో లబ్ధిదారులఎంపిక ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలే ఎంపిక చేస్తారు అని చెప్పడం సమంజసం కాదన్నారు సిపిఐ(ఎం) కొండపాక మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య. వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకుల జోక్యం లేకుండా కార్పొరేషన్ల అధికారుల ద్వారానే ఈ పథకం అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఆయా బ్యాంకులు లబ్ధిదారులకు లేనిపోని మెలికలు పెట్టకుండా అర్హులందరికీ 10 లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గత బిఆరెస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బందు పథకం లో కూడా అసలైన లబ్ధిదారులు నష్టపోయి, అనర్హుల జేబులు నిపింది అప్పటి కెసిఆర్ ప్రభుత్వం అని ద్యూయ్యబట్టారు , గతంలో జరిగిన తప్పులు జరగకూడదు అనుకుంటే రాజకీయ నాయకుల జోక్యం లేకుండా పథకాల అమలు జరపాలని ప్రభుత్వాలను కోరారు. అంతే తప్ప పేరు గొప్ప ఊరు దిబ్బ అనే చందంగా పేరుకు మాత్రమే పథకాలు ప్రవేశపెట్టి చేతులు దులుపుకుంటూ మొద్దు నిద్రను వీడనాడాలని డిమాండ్ చేశాడు.

# చేర్యాల పట్టణ కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన





**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ (యు ఎల్ బి )కలెక్టర్ శ్రీమతి గరీమ అగర్వాల్ చేర్యాల పట్టణంలో గల గవర్నమెంట్ హాస్పిటల్ ను సందర్శించి హాస్పిటల్ పనితీరును మెరుగుపరుచుకునే విధంగా సూచనలు చేసినారు. మరియు కస్తూరిబా బాలికల స్కూల్ మరియు, హాస్టల్ ను సందర్శించారు. పిల్లలకు పెట్టే ఆహారాన్ని మరియు పరిసరాలను వారి యొక్క క్లాసులోకి వెళ్లి ఎలా విద్యా బోధన ఎలా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు. టీచర్ల కు కూడా కొన్ని సూచనలు చేయడం జరిగింది. కురుమవాడలో గల అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి పిల్లలకు పెడుతున్న భోజనము మరియు ఆ పిల్లలతో ఏవిధంగా ఉంటున్నారు అడిగి తెలుసుకుని కొన్ని సూచనలు చేయడం జరిగింది. వారితో ఎమ్మార్వో, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ ఎస్ నాగేందర్ ఉన్నారు

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించడం చరిత్మాత్మగా నిర్ణయం చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 19:**కాంగ్రెస్ ప్రభుత్వంలో మూడు ఘనవిజయాలు,బీసీ రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లు,రాజీవ్ యువ వికాస పథకం అసెంబ్లీలో చట్టం చేయడం,యువ వికాసంపథకం దిగ్విజయం గా ప్రారంభించడం తో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో బుధవారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ. రాజీవ్ యువ వికాస పథకం కింద నిరుద్యోగులకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఈ ప్రజా ప్రభుత్వం.. మూడు బిల్లులను ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని కొనియాడారు. పట్టణ, గ్రామీణ అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం అనంతరం పట్టణ కేంద్రంలో 10 లక్షలతో ఎన్జీవోస్ కాలనీ లో, అలాగే ఐదు లక్షల రూపాయలు ఎస్సీ కాలనీలో సిసి రోడ్ల పనులను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మసాయి పెట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మొజామిల్, మాజీ ఎంపీపీ మసుల శ్రీనివాస్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వెంగల్ రావు, ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, యూవజన నాయకులు సంద్రగు శ్రీకాంత్, సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి, జిల్లా మహిళా నాయకురాలు కుర్మ లక్ష్మి, జుకంటి రాజగౌడ్, నాగేష్ గుప్తా, జగన్ గౌడ్, బాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాలాభిషేకం



**అక్బర్ పేట భూంపల్లి/ మన ప్రజాప్రతినిధి:**పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు 30 సంవత్సరాల పోరాట ఫలితంగా నిన్న అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్ పాస్ అయినందున ఈరోజు అక్బర్ పేట మండలం లోని గ్రామాల నుండి ఎం ఆర్ పి ఎస్ కార్య కర్తలు అందరు కలిసి. సంబరాలు చేసినరుదమందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది కాకి కొండల్ మాదిగ కృపవారం మాదిగ జీడిపల్లి రాజశేఖర్ మాదిగ పర ప్రవీణ్ మాదిగ గడం యాదగిరి మాదిగ సీనియర్ నాయకులు పర్సరాములు మాదిగ జి బండమీది మల్లయ్య మాదిగ దుంపలపల్లి స్వామీ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపూర్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల వీడ్కోలు సమావేశం



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 19:** మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు ముందుగా వస్తున్న తరుణంలో తమ పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఘనంగా ఏర్పాటు చేసుకున్నారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంస్కృతిక సాంప్రదాయ నృత్యాలతో విద్యార్థినీ విద్యార్థుల మాటలతో ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతో పంచుకున్నారు పదవ తరగతి అత్యంత అమూల్యమైనది అని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వివరించారు మరియు మంచి మార్కులతో సాధించి గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు తెలియజేశారు పెట్టి ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లతంబర్ రావు ఉపాధ్యాయులు వెంకటేశం మహేందర్ పరంధాములు ప్రసాద్ జ్యోతి కృష్ణవేణి నరేష్ గీత మరియు చౌదరి శ్రీనివాస్ మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు ఉద్యోగ మేల ఈ గొప్ప అవకాశం సద్వినియోగం చేసుకోండి

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి**




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కీసర నాగారం:**మహిళలకు ఉద్యోగ మేల, పదవ తరగతి చదివిన స్త్రీలకు వయస్సు18 నుంచి 30 సంవత్సరంలోపు వారికి ఈ అవకాశం.మేడ్చల్ జిల్లా కీసర మండల్ నాగారం మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ఎం వై ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్, నాగారం బస్టాండ్ సమీపంలోని ఎం వై ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో నాగారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి సహకారంతో నిర్వహించు బ్లూ ఓసియన్, ఆదాబ్ హైదరా బాద్ సంయుక్తంగా జాబ్ మేళాను విజయవంతం చేయుట ముప్పు శ్రీనివాస్ రెడ్డి పిలుపుని చ్చారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మార్చి 23 2025 ఆదివారం రోజున ఉద్యోగమేల నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఉద్యోగాలు హైదరాబాద్ లోని ఆదిభట్ల కొంగర కలాన్‌లోని ప్రముఖ కంపెనీలలో స్త్రీలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అర్హత పదవ తరగతి ఉత్తీర్ణులైన 18 నుంచి 30 సంవత్సరాలలోపు మహిళలకు ఈ అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. స్థానిక పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## రంజాన్ తోఫా పంపిణి



**మన ప్రజా ప్రతినిధి// మద్దూరు మార్చి 19:** మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలో డా,, టిప్పు హస్పిటల్ ఆధ్వర్యంలో నిరుపేదలకు రంజాన్ తోఫా ( రేషన్ సరుకులు ) పంపిణీ చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని దాదాపు 30 మంది కి నిరుపేద, వితంతు మహిళలకు రేషన్ సరుకులను డా,,టిప్పు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం భవిష్యత్తులో కొనసాగుతుందని తెలిపారు. రంజాన్ మాసంలో రేషన్ సరుకులు వితరణ చేయడం ఆనందాన్ని, సంతోషాన్ని ఇస్తుందని ఆయన తెలిపా రు. ఈ కార్యక్రమంలో పట్టణ వాసులు జబ్బార్, ఆఫ్సర్, నిరుపేద ముస్లిం మహిళలు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పై సి యం చిత్రపటానికి పాలాభిషేకం




**మన ప్రజా ప్రతినిధి/ ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం లోని జయగిరి గ్రామంలో వర్ధన్నపేట నియోజక వర్గం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ వద్ద కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధి దారులకు అందజేశారు లబ్ధిదారుల వివరాలు కొత్తకొండ కుమారస్వామి, తాళ్లపల్లి లక్ష్మీ నారాయణ, ఏలిమి కుమారస్వామి, చెక్కులను లబ్ధి దారులకు అంద జేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామంచ ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్, రేణుకుంట్ల అశోక్, రేణుకుంట్ల ప్రవీణ్, గ్రామ కిసాన్ శాల అధ్యక్షులు ఆలేటి కుమారస్వామి, గ్రామ ఉపాధ్యక్షులు కసర బోయిన సుభాష్ యాదవ్, తోపేల రమేష్, పిట్టల రామస్వామి, యాటకాల ఐలయ్య, బొజ్జ రాజ్ కుమార్, ఆలేటి గట్టు స్వామి, పిట్టల రాజ్ కుమార్, కొత్తకొండ వెంకటేష్ గౌడ్, పోగుల రాజుకుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న కుమార్ యాదవ్

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్ లను లబ్ధిదారులైన గుర్రాల చైతన్య కు 27 వేల రూ,ఆత్కూరి సుధాకర్ కు 21 వేల రూ, మారమైన వెంకటయ్యకు 18, వేల రూ,తాళ్లపల్లి నరసింహులుకు 27 వేల రూ బుధవారం రోజు బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు కుమార్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలు అనారోగ్యాల బారిన పడి,ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురైన సమయం లో వైద్యానికి అయ్యే ఖర్చులకోసం సీఎంఆర్ఎఫ్ గాని, ఎల్ఓసి ద్వారా గాని ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం పొందే అవకాశం ఉన్నందున ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆస్పత్రిలో వైద్యం జరుగుతున్నప్పుడైతే ఎల్ఓసి ద్వారా ఆర్థిక సహకారమందే అవకాశం ఉన్నదని, వైద్యం పూర్తయి డిశ్చార్జ్ అయిన తర్వాత అయితే సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహకారమందే అవకాశం ఉన్నదని, ఆపత్కాలంలో ఈ పథకాల అవసరం పడిన ప్రజలు మమ్ములను సంప్రదిస్తే వారికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. చెక్కులు రావడానికి కృషి



చేసిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి కి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు నూనె కుమార్ యాదవ్.ఈ కార్యక్రమంలో దుద్దెడ మాజీ ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను ప్రకాష్, ఎస్టి విభాగం అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, మండల యువజన విభాగం నాయకులు తాళ్లపల్లి కిరణ్ కుమార్, కొండపాక స్వామి యాదవ్, పోతుగంటి నర్సింగారావు, గాదగోని రాకేష్ గౌడ్, కెమ్మసారం సంతోష్, మెరుగు శివకుమార్, గుర్రాల నాగయ్య, మారమైన సంపత్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం

**42 శాతానికి రిజర్వేషన్ల పెంపు ఎస్సీ వర్గీకరణ బిల్లులను అసెంబ్లీలో ఆమోదించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఎర్రోళ్ల రమేష్**

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**శాసనసభలో ఏకగ్రీవంగా బిసి రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన బిల్లులు రెండు ఒకేసారి ఆమోదించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు బీసీ సంఘాల నాయకుడు, సిద్దిపేట జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎర్రోళ్ల రమేష్.రెండు బిల్లులను అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడం అంటే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం,



రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశలో ముందుకెళుతూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నట్టేఅన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నీ వర్గాలకు సమన్యాయం జరుగుతుంది అనడానికి ఇది చక్కని ఉదాహరణ అన్నారు.ఈ బిల్లుల ఆమోదనికి సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామన్నారు ఎర్రోళ్ళ.ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం గా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏమోదించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## తెలుగు ప్రావీణ్య పోటీ విజేతలకు బహుమతులు

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 19:**మాతృభాష పట్ల ఆసక్తి పెంపొందించుటలో భాగంగా విశ్వశాంతి విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు వారి తెలుగు భాష ఉపాధ్యాయులు( కవి), రామిశెట్టి వెంకటరమణమూర్తి గత ఎనిమిది నెలలుగా వివిధ రకాల పోటీలు నిర్వహించారు.పోటీలలో విజేతలకు విశ్వశాంతి లో బహుమతులు అందజేశారు.తెలుగు భాషాభివృద్ధికి విద్యార్థుల ప్రోత్సాహంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి వివిధ రకాల అంతర్గత పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులను బృందాలుగా ఏర్పాటు చేసి క్విజ్ పోటీ నిర్వహించారు. విజేతలకు ప్రథమ ,ద్వితీయ బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులను కూడా అందజేశారు. కార్యక్రమంలో విశ్వశాంతి



విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పాలనలో చారిత్రిక బిల్లులకు అమోదం


**ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న రేవంత్ సర్కారు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :**కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం వద్ద బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అధ్వర్యంలో బీసీబిల్లు,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిశేకం చేశారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామిని



నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్, చెవేళ్ల డిక్లరేషన్‌లో భాగంగా బీసీ బిల్లుకు చట్టబద్దత,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్టబద్దత కల్పించడం లో రేవంత్ రెడ్డి సర్కారు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాపోలు రాములు బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్ , మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కొత్త ప్రభాకర్ గౌడ్, విశ్వం గుప్త,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్,మాజీ కార్పొరేటర్లు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..


## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం మార్చి 19 (మన ప్రజా ప్రతినిధి ):**లోక కల్యాణం కోసం దేవస్థానం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) నిర్వహించబడుతున్నాయి.ఈ ఉదయం సాక్షిగణపతి స్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## ఘనంగా చామకూర మల్లారెడ్డి కల్పనా రెడ్డి 49వ వివాహ వార్షికోత్సవ సంబరాలు

**మాజీ మేయర్ మేకల కావ్య , పార్టీ అధ్యక్షులు కొండలు ముదిరాజ్**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్:**మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి కల్పనా రెడ్డి దంపతుల 49వ పెళ్లిరోజు సందర్భంగా కంటోన్మెంట్ తాడు బండ్లోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బోయిన్పల్లి క్యాంపు కార్యాలయం నందు మాజీ మంత్రివర్యులు మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి కల్పన రెడ్డి దంపతుల 49 వ వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల ముదిరాజ్, మాజీ మేయర్ మేకల కావ్య , రెడ్డి శెట్టి మహేష్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ పిన్నోజు సుధాకర్ చారి, కార్పొరేటర్లు మేక లలిత యాదవ్, ఆలూరి సంగీత రాజశేఖర్, జిట్టా శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు శోభ, నాయకులు బండి నవీన్ గౌడ్, కేతమ్మ ముదిరాజ్, మేకల అయ్యప్ప, బండ కింది ప్రసాద్, బోయిన్పల్లి నరసింహ మేడ్చల్ జిల్లా వ్యాప్తిగా బీఆర్ఎస్ నాయకులు , చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కార్పొరేటర్లు కార్యకర్తలు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని చామకూర మల్లారెడ్డి కల్పనా రెడ్డి దంపతులతో కలిసి కేక్ కట్ చేసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భగత్ సింగ్ 94వ వర్ధంతిని జయప్రదం చేయండి

**ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను యువవ తకు పిలుపునిచ్చారు.**



**నేరేడుచర్ల : (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**ఈనెల 23న జిల్లా వ్యాపితంగా స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల 94వ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏ ఐ వై ఎఫ్ )సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను యువతకు పిలుపునిచ్చారు బుధవారం నాడు ఆయన నేరేడుచర్ల మండల కేంద్రంలోని చేసిన పత్రికా ప్రకటనలో భారతదేశ దాస్య శృంఖలాలను తెంచేందుకు నూనూగు మీసాల నవ యవ్వనములో ఉరికొయ్యను ముద్దాడి దేశ స్వాతంత్ర కాంక్షను యువతలో రగిలించిన భారతదేశ స్వాతంత్ర స్ఫూర్తి ప్రదాతలు సర్దార్ భగత్ సింగ్,రాజ్ గురు సుఖదేవ్ లు అని, ఆ మహనీయుల త్యాగనిరతి అనన్యమైనదని, నేటి తరం యువత భగత్ సింగ్ ఆశయాల ముందుకు తీసుకువెళ్లాలని, ఎందరో త్యాగధనుల అసమాన త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్రం నేడు కార్పొరేట్ శక్తులకు ధారాధత్తం చేస్తున్నారని, దేశ సంపదనంతా విదేశీ శక్తులకు తరలిస్తున్నారని అమాయక ప్రజల దృష్టిని మరల్చేందుకు కులం పేరుతో మతం పేరుతో మాయలు సృష్టిస్తున్నారని ఈ విషయాలను ప్రజలకు తెలియజేసి వాళ్లని చైతన్య పరచాల్సిన బాధ్యత నేటితరం యువతపై ఉన్నదని,దేశానికి భగత్ సింగ్ చేసిన నిస్వార్ధ సేవలను యువత గుర్తించాలని, తద్వారా భగత్ సింగ్ అడుగుజాడల్లో నేటి యువత నడిస్తే సామాజిక స్పృహ అలవర్చు కోవచ్చని ఆయన అన్నారు. అంతేకాకుండా ఈనెల 23వ తేదీన సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల వర్ధంతి కార్యక్రమా లను, అన్ని మండల సెంటర్లలో నిర్వహించాలని, అదే వారికి మనం ఇచ్చే ఘనమైననివాళి అని యువతకు ఆయన పిలుపునిచ్చారు.

# లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు





**మనప్రజాప్రతినిధి//సూర్యాపేటజిల్లా:**మఠంపల్లి మండలంలోని మట్టపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ బుధవారం మట్టపల్లిలోని లక్ష్మీ నరసింహ స్వామిని మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ తేజస్ కుటుంబ సభ్యులతో దర్శనానికి రాగా దేవాలయ చైర్మన్ ఈవోలు జిల్లా కలెక్టర్ని వారి కుటుంబ సభ్యులను స్వాగతం పలికారు.లక్ష్మీ నరసింహ స్వామి వారిని కలెక్టర్ కుటుంబ సమేతంగా తేజస్ దర్శించుకున్నారు.అనంతరం వేద మంత్రాల తో దేవాలయ అర్చకులు ఆశీర్వచనం చేసి,శేష వస్త్రాలు ఇచ్చి, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా దేవాలయ పూజారులు ఫణి భూషణచార్యులు, పద్మనాభ చార్యులు దేవాలయం యొక్క విశిష్టత, చరిత్రను ఇక్కడ జరిగే పండుగలను, పూజల ను, దేవాలయం యొక్క విశిష్టతను,కలెక్టర్ కుటుంబ సభ్యులకు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణానది ఒడ్డున శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం చాలా బాగుందని ఆహ్లాద వాతావరణంలో కుటుంబ సమేతంగా తల్లిదండ్రులతో కలిసి దర్శించుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ విజయ్ కుమార్,మట్టపల్లి రావు,ఆర్డీవో శ్రీనివాసులు,సిఐ చరమంద రాజు,ఆలయ ఈవో నవీన్,ఎమ్మార్వో లావూరి మంగ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నేత్ర దానం తో ఇద్దరు అంధులకు చూపు



**మన ప్రజా ప్రతినిధి/ ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**ఒక వ్యక్తి నేత్ర దానం చేస్తే ఇద్దరికీ కంటి చూపు వస్తుందని నేత్ర దానం పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సదస్సులు నిర్వహిస్తున్నామని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ తెలిపారు. హసన్ పర్తి మండల కేంద్రంలోని వాల్మీకి నగర్ కి చెందిన మీసర కొండ నరసయ్య (85) అనారోగ్యంతో ఈనెల 9 న చనిపోగా అతని భార్య కుమారులు సమాజ హితం కోరి తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో అదేరోజు నేత్రదానం చేశారు బుధవారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమం సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్కరణ సభ నిర్వహించి త్యాగం చేసిన కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందన పత్రం అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన బంధు మిత్రులకు నేత్రదానం పై అవగాహన కల్పించి నరసయ్య దారిలో మనమందరం నడవవలసిన అవసరం ఉందని తెలియజేశారు అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మరణానంతరం నీతో దానం చేసి ఇద్దరు అందులకు చూపు నిద్దామని అలాగే నేత్ర వైద్య విద్యకు శాస్త్ర పరిశోధనకు తోడ్పడదామని ఇది సామాజిక బాధ్యత అన్నారు వివరాలకు 8790548706 మరియు 9490133650 లో సంప్రదించాలని కోరారు కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి ఉపాధ్యక్షురాలు పద్మ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కే మల్లారెడ్డి హన్మకొండ జిల్లా అధ్యక్షుడు పరికిండ్ల వేణు అసోసియేషన్ బాధ్యులు బండ సాయిరెడ్డి కుటుంబ సభ్యులు భార్య వెంకటలక్ష్మి కుమారులు కుమారస్వామి సాంబయ్య రమేష్ యుగేందర్ బంధు మిత్రులు పాల్గొన్నారు.

# మాంసం తినడం మానేసి, కొద్దికాలం తర్వాత మళ్లీ తింటే శరీరానికి ఏమవుతుంది?

మాంసం తినడం మానేసి, మళ్లీ తినడం మొదలుపెడితే, కడుపులో ఏదో ఇబ్బందికరంగా అనిపిస్తున్నట్లు కొందరు చెబుతున్నారు. దీంతో, మాంసాన్ని జీర్ణం చేసుకునే గుణాన్ని మన శరీరాలు కొద్దికాలం తర్వాత మర్చిపోతాయా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కార్బన్ ఫుట్‌ప్రింట్‌ను తగ్గించేందుకు అత్యంత తేలికైన విధానాల్లో మాంసాన్ని తక్కువగా తినడం ఒకటి.బ్రిటన్‌లో ప్రతి ఒక్కరూ తక్కువగా మాంసం తినడం మొదలుపెడితే, అంటే రోజుకు సుమారు 50 గ్రాముల మాంసం తింటే, 80 లక్షల కార్లు రోడ్డు ఎక్కకపోతే మిగిలేంత కార్బన్ ఆదా అవుతుందని తాజాగా పరిశోధకులు కనుగొన్నారు.యూకే ప్రభుత్వ డేటా ప్రకారం...1980 నుంచి 2022 మధ్య కాలంలో గొడ్డు, గొర్రె, చేప మాంసాల వినియోగం 62 శాతం తగ్గింది. కారణాలు ఏమైనప్పటికీ, ఇప్పుడు చాలామంది మాంసం మానేస్తున్నారు.మాంసం తినడం మళ్లీ మొదలు పెట్టినప్పుడు కడుపులో నొప్పి, ఉబ్బరంలాంటి లక్షణాలు కనిపిస్తాయా? అని కొందరు సోషల్ మీడియాలో ప్రశ్నలు వేసినప్పుడు, చాలామంది తమ అనుభవాలను షేర్ చేసుకుంటున్నారు.అయితే, మాంసం మానేసి మళ్లీ తినడం ప్రారంభిస్తే,కలిగే వికారాల గురించి పెద్దగా తెలియదని అమెరికాలోని కార్నెల్ యూనివర్సిటీకి చెందిన న్యూట్రీషియన్ ప్రొఫెసర్ శాండర్ కెర్‌స్టెన్ అన్నారు.“ తెలియదు అంటే అసలు సమస్యే లేదని కాదు. దీనిపై ఇంకా అధ్యయనం జరగలేదు,అంతే.” అని కెర్‌స్టెన్ అన్నారు.మాంసం ఒంటికి పడకపోవడం అరుదైనప్పటికీ అది జరిగే అవకాశమైతే ఉంది. అల్ఫాగాల్ సిండ్రోమ్ కారణంగా మీ రోగ నిరోధక వ్యవస్థ జంతువుల నుంచి వచ్చే ప్రొటీన్లను చొరబాటుదారులుగా గుర్తించే అవకాశం ఉంది. అది అనాఫిలాక్సిస్ అనే తీవ్రమైన అలర్జీకి దారితీసి, ప్రాణాలకు ముప్పు తేవచ్చు.జీవితాంతం ఏ కట్టడీ లేకుండా మాంసాన్ని తిని, ఆ తర్వాత మాంసం తీసుకోవడం తగ్గిస్తూ వచ్చినవారికి ఈ అలర్జీ సమస్య ఉండదు.అయితే, చాలామంది మాంసానికి పూర్తిగా దూరంగా ఉండి, తెలియకుండానే మాంసం తిన్నప్పుడు ఏదో పాపం చేసినట్లు ఫీలవుతారని కెర్‌స్టెన్ అన్నారు. కెర్‌స్టెన్ కూడా శాకాహారే. “కొందరు వ్యక్తులు దీనికి చాలా బాధపడతారు.”అని కెర్‌స్టెన్ అన్నారు.అయితే,ఇలాంటి పరిణామం ఏదైనా శారీరక సమస్యల కు దారి తీస్తుందో లేదో తాను చెప్పలేనన్న కిర్‌స్టెన్, ఈ పరిణా మం ఆ వ్యక్తులను అసహనానికి గురి చేయొచ్చని మాత్రం అన్నారు పండ్లు, కూరగాయలలోని ఫైబర్‌లా కాకుండా మాంసం చాలా తేలికగా అరిగిపోతుంది. దాన్ని అరిగించేందుకు మన మైక్రోబయోమ్ నుంచి మన శరీరాలు సాయం తీసుకుంటాయి.ఈ మైక్రోబ్స్‌లో ఆహారాన్ని అరిగించేందుకు అవసరమైన ఎంజైమ్‌లు ఉంటాయి.అంతేకాక, మొక్కల నుంచి వచ్చే ప్రొటీన్లను అరిగించేందుకు ఉపయోగపడే ఎంజైములు, మాంసం ప్రొటీన్లను జీర్ణం చేసే ఎంజైముల మాదిరిగానే ఉంటాయి.మొక్కల నుంచి వచ్చినా, జంతువుల నుంచి వచ్చినా, అమైనో యాసిడ్స్ అనే బ్లాక్‌ల ద్వారా ప్రొటీన్లు తయారవుతాయి. అవి ఎక్కడి నుంచి వచ్చాయన్నదానితో సంబంధం లేకుండా ఎంజైమ్‌లు వీటిని జీర్ణం చేస్తాయి.అయితే, కొన్నింటిలో ఇది కొంచెం డిఫరెంట్‌గా ఉంటుంది. లాక్టోస్ అనే పశువుల పాల షుగర్లనే తీసుకుం టే..లాక్టోస్ జీర్ణమయ్యేందుకు లాక్టేస్ అనే ప్రత్యేక ఎంజైమ్ మీ శరీరానికి ఉపయోగపడుతుంది.ఎవరిలోనైతే ఈ ఎంజైమ్ సరిపడినంత విడుదల కాదో,వారికి డెయిరీ ప్రొడక్టులు తిన్న తర్వాత కడుపు నొప్పి వస్తుంది. కానీ,హాంబ ర్గర్‌ను అరిగించుకునే ఎంజై ములు శరీరం నుంచి విడుదల కాకుండా మాంసం ప్రొటీన్లు అడ్డుకుంటాయనుకోవడంలో అర్థం లేదు. బఠానీలు కావచ్చు, సోయాబీన్స్ కావచ్చు ప్రొటీన్లు వేటి నుంచి వచ్చినఎంజైములు వాటిని జీర్ణం చేస్తాయి.”అనికెర్‌స్టెన్ అన్నారు. మనుషుల పేగుల్లో ఉండే మైక్రోబయోమ్ నిరంతరం మారుతుంటుంది. ఏం తిన్నారు అన్నదాన్నిబట్టి ఈ మార్పు జరుగుతుంది .అంటే కొన్ని సార్లు బ్యాక్టీరియాకు చెందిన ప్రత్యేక రకాలు మారొచ్చు.కొన్ని సార్లు ఇతర ఎంజైమ్‌లను మైక్రోబ్స్ ఉత్పత్తి చేయొచ్చు. శాకాహా రులు,వేగన్లు, శాకాహార, మాంసాహా రాలను తినేవారి మైక్రోబయోమ్స్ మధ్య కొన్ని తేడాలుంటాయి.అయితే, మాంసాహారులు వివిధ రకాల మొక్కల ఆహారాన్ని తినేంత వరకు, పెద్దగా మార్పు కనిపించకపోవచ్చని ఒక పరిశోధన గుర్తించింది.

## ఇల్లందు ఎస్ఐ సందీప్ ను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి కార్యాలయం గ్రూప్ - వన్ పరీక్ష ఫలితాలలో మంచి మార్కులను సాధించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న విడుదల చేసిన గ్రూప్ వన్ పరీక్ష ఫలితాలలో 502.5 మార్కులను సాధించిన ఎస్సై సందీప్ ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ బుధవారం రోజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ఇల్లందు పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ గ్రూప్ - వన్ పరీక్షలకు హాజరయ్యి మంచి మార్కులు సాధించినందుకు గాను సందీప్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.సాధారణ వ్యవసాయ కుటుంబం నుండి వచ్చి ప్రస్తుత పోటీ ప్రపంచంలో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా కష్టపడుతున్న ఎస్సై సందీప్ భవిష్యత్తులో కూడా మంచి విజయాలను సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను,ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాథ్స్ ఒలింపియాడ్ లో కౌటిల్య విద్యార్థుల ప్రతిభ

**-అభినందించిన డీసీపీ అంకిత్ కుమార్ శంఖ్వార్**



**మన ప్రజా ప్రతినిధి/ ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హన్మకొండ పట్టణంలోని 58 వ డివిజన్‌లోని కౌటిల్య ది స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ లో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారు. ర్యాంకులు సాధించి ప్రతిభ కనబర్చిన కౌటిల్య ది స్కూల్ విద్యార్థులకు వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ శంఖ్వార్ అవార్డులు ఇచ్చి విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా డీసీపీ అంకిత్ కుమార్ శంఖ్వార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రానిస్తూ తల్లిదండ్రుల కు మంచి పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అశోక్ రెడ్డి, డైరెక్టర్ వర్మ, ప్రిన్సిపల్ శాలిని, అంజని పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీ లు అమలు చేయాలని సీపీఎం ధర్నా! తహశీల్దార్ కు వినతి



**వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 19:**కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు అమలు చేయాలని కోరుతూ బుదవారం ఖమ్మంజిల్లా వేంసూరు మండల కేంద్రంలో ని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు.అనంతరం ఇంచార్జి తహశీల్దార్ బాబ్జీ ప్రసాద్ కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు,మండల కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్,అర్వపల్లి వెంకటేశ్వరరావు,ఎలిగినేని రామారావు,గడిపర్తి మోహన్ రావు,సీనియర్ నాయకులు కొత్తా సత్యనారాయణ,ఎండిమందల వెంకటేశ్వరరావు,అర్వపల్లి గోపాలరావు, లింగపాలెం గ్రామ శాఖ కార్యదర్శి కొత్తా వెంకటేశ్వరరావు,రాయల చెన్నారావు,సుజాత,సాధు శరత్ బాబు,శంభునిగూడెం గ్రామ శాఖా కార్యదర్శి అర్వపల్లి నరసింహారావు,నున్నా సత్యం, సాయిన్ని సూరయ్యలు పాల్గొన్నారు.

## రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ మరియు స్టడీ హాల్ లో హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగం సాధించిన రాజేశ్వరి



**మన ప్రజాప్రతినిధి న్యూస్ జహీరాబాద్** :జహీరాబాద్ పట్టణంలో రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ మరియు స్టడీ హాల్ లో రోజుకు 12 గంటలు చదువుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించింది. రీతిన్స్ అకాడమీలో ఇప్పటి వరకు పోలీసు ఉద్యోగాలు, ఉపాధ్యాయులు ఉద్యోగాలు, ఇలా వరుసగా ఉద్యోగాలు సాధిస్తున్న ఏకైక కోచింగ్ సెంటర్ మా రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ అని డైరక్టర్ ప్రకాష్ తెలిపారు.హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగం సాధించిన రాజేశ్వరి గారికి డైరక్టర్ ప్రకాష్ అభినందలు తెలియచేశారు.